క్లుప్తంగా

నకిలీ విత్తనాలను అరికట్టాలి


ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు మేలు చేయాలని దామరచర్ల సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వ్యవసాయాధికారులు, పోలీసులు దాడులు చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరారు. ఇప్పటికైనా రైతులకు విత్తనాలపై సరైన అవగాహన కల్పించి నకిలీ విత్తనాలపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఖాజా, ఎర్రనాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన


పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషారెడ్డి

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీ 12వ వార్డులో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ.1.5కోట్లతో 10దుకాణాలు నిర్మించనున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో పూర్తిగా దుకాణాలు కోల్పోయినవారికి ఈ దుకాణాలు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బిన్ని, పార్టీ నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు జానారెడ్డి చేసింది శూన్యం


సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్‌నాయక్

పెద్దవూర : నియోజకవర్గంలో 40ఏళ్ల పాలనలో కుందూరు జానారెడ్డి గిరిజనులకు చేసింది శూన్యమని, ఈ ప్రాంతంలో గిరిజనుల వెనకబాటుకు ఆయనే కారణమని హాలియా ఏఎంసీ డైరెక్టర్ రమావత్ రాజేష్‌నాయక్ విమర్శించారు. శనివారం మండలంలోని కుంకుడుచెట్టుతండాలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జానారెడ్డి గిరిజనులకు ముఖం చూపించలేక తన కుమారులను గిరిజన చైతన్య యాత్ర పేరుతో తండాలకు పంపి తిరిగి అధికారం పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. సమావేశంలో పాకాల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ దస్రునాయక్, బాలు, శ్రీను, జగన్, సర్దార్‌నాయక్, మంగు, లచ్చునాయక్, మోత్యా, జగరాం, సేవ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి


విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన డాక్టర్ ఆనంద్

త్రిపురారం : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని బంజారా మహిళా ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం మండలంలోని మాటూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు బంజారా మహిళా ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ మానసలు సంయుక్తంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అభయ ఆంజనేస్వామి ఆలయ వ్యవస్థాపకుడు ఈసీ గోపాల్ సుజాత, హెచ్ఎంలు లలిత, వాసు, గోవింద్ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

నిడమనూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, పాఠశాల హెచ్ఎం శ్రీనుకుమార్, దిలీప్‌రెడ్డి, వెంకటరమణ, సంజీవరెడ్డి, అజయ్‌రెడ్డి ఉన్నారు.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీఆర్ఎస్ తొమ్మిదేళ్లలో గిరిజనులకు ఏమి చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గాత్‌తండాలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు గిరిజన బంధు తక్షణమే ప్రకటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో సత్యనారాయణరాజు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, శివనాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి కేసీఆర్ కృషి

● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


మిర్యాలగూడ : లావూడితండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


గుర్రంపోడు : భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

మిర్యాలగూడ : రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం, సమగ్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని లావూడితండా, ధీరావత్‌తండా, దుబ్బతండా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన తెలంగాణ గిరిజనోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిపాలన సంస్కరణలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని 53నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్‌టీఎస్‌డీఎఫ్ ద్వారా రూ.30కోట్లతో నియోజకవర్గంలోని అన్ని తండాల్లో లింక్‌రోడ్లు, బీటీరోడ్లు నిర్మించామన్నారు. రూ.కోటితో పట్టణంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు గిరిజనులు మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌దే : ఎమ్మెల్యే భగత్

గుర్రంపోడు : గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం మండలంలోని తేనపల్లి తండా, ఘూశీరాంతండా గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవంలో పాల్గొన్నారు. తేనపల్లితండాలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత పాలకులకు ఇలాంటి ఆలోచనే రాలేదని, గిరిజన తండాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనే వారికి లేదన్నారు. గిరిజనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్‌కు గిరిజనులు డప్పువాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ, సర్పంచ్‌లు వడిత్య రజితానాగరాజు, మెగావత్ దస్రూ, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గజ్జెల చెన్నారెడ్డి, రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, ఎంపీటీసీ గట్టుపల్లి రంగమ్మ, ఎంపీడీఓ సుధాకర్, నాయకులు చక్రవర్తి, వెంకట్‌రెడ్డి, లింగయ్య, నర్సింహ, శ్రీను, తానేష్, నర్సింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ కృషి : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అనుముల మండలంలోని వీర్లగడ్డతండా శనివారం నిర్వహించిన గిరిజన దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గిరిజన సంప్రదాయాలతో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలతో నేడు గిరిజనులు ఆత్మగౌరవంతో, భవిష్యత్ మీద భరోసాతో ఉన్నారన్నారు. తెలంగాణలో 500 జనాభా దాటిన 2471 తండాలు, గూడెంలను గిరిజన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో 12ఎస్టీ నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ఆత్మగౌరవ భవనాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలతో పాటు రైతు బంధు కూడా వర్తింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, స్థానిక సర్పంచ్ సంధ్యరామునాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ బాబురావు నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, మనాది శేఖర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మనాది పురుషోత్తంయాదవ్, పసుల ప్రసాద్ యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు ఆంజాద్ ఖాన్, మగ్బూల్, అస్గార్, గ్రామపెద్దలు ఉన్నారు.

ఎస్టీ రిజర్వేషన్‌లు పెంపు ఘనత కేసీఆర్‌దే : ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం : తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాల్లో ఎస్టీ రిజర్వేషన్లు 10శాతానికి పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని గిరిజన సహకార అభివృద్ధి సంస్థ(ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సత్యంపాడ్ తండాలో గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి శ్రీ సేవాలాల్ బోగ్ బండార్ కార్యక్రమం జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజన తండాలను గిరిజనులే పాలించుకునే విధంగా అవకాశం కల్పించడం దేశ చరిత్రలోనే ప్రథమమన్నారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, సర్పంచ్ సేవానాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందునాయక్, రంజిత్, బాలునాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు

అడవిదేవులపల్లి : దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని బంగారికుంట తండాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గిరిజన సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం పలువురిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, సూపరింటెండెంట్ అమీర్‌అలీ, గ్రామ కార్యదర్శి రవి, నేనావత్ శ్రీను, ఉపసర్పంచ్ సాలి, వార్డు సభ్యులు అంజి, చంద్రకళ, రంగా, హరి, బామిని, బాలు, స్వామి తదితరులున్నారు.

సంప్రదాయం ప్రతిబింబించేలా గిరిజనోత్సవాలు

మాడుగులపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గిరిజనోత్సవాలు సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా జరిగాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజనులతో కలిసి పంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి ర్యాలీ తీశారు. అనంతరం భోగ్ బండార్ పూజ నిర్వహించారు. గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తులతో ఆడిపాడి అలరించారు. మండలంలోని భీమనపల్లి, సీత్యాతండా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్ పాల్గొని గిరిజన ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మేకల లింగమ్మ, సుధాకర్, ఏఓ సైదానాయక్, పంచాయతీ కార్యదర్శులు కావ్య, నంద్యాల వణాకర్, మేకల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


మాడుగులపల్లి : సీత్యాతండాలో గిరిజన దినోత్సవంలో పాల్గొన్న ఎంపీడీఓ, ఎంపీఓ, ఏఓ తదితరులు


హాలియా : వీర్లగడ్డతండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి


త్రిపురారం : డప్పు వాయిస్తున్న రాంచందర్ నాయక్, మర్ల చంద్రారెడ్డి


అడవిదేవులపల్లి : గిరిజన దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ తదితరులు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట


సహకార సంఘం గోదాంకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి : రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని సల్కునూరు గ్రామంలో నాబార్డు నుంచి రూ.25లక్షల వ్యయంతో నిర్మించనున్న సహకార సంఘం గోదాంను తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సహకార సంఘం గోదాంల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకుల ఇరుగు వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేరాల కృపాకర్‌రావు, సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మవెంకన్న, డైరెక్టర్లు పల్లా భిక్షం, లింగయ్య, రవీందర్‌రెడ్డి, బొమ్మగాని హరికృష్ణ, జానకిరాములు, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జయసుధ, రామునాయక్ ఉన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

మిర్యాలగూడ : ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన పూజశ్రీ, అక్షయ, మేఘన, సీహెచ్.పవన్‌కుమార్, ఎం.శ్రీజ, పి.సంజనలతో పాటు ఎంసెట్ ర్యాంకర్లు సుజిత్‌రెడ్డి, అక్శ్యలను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అభినందించారు. భవిష్యత్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు ర్యాంకులు సాధించేలా కృషి చేసిన కళాశాల యాజమాన్యాన్ని సైతం ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం కిరణ్‌కుమార్, హనుమంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం


దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

దేవరకొండ : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ సీనియర్ నాయకుల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకు గాను మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, గార్లపాటి జితేందర్, కేతావత్ లాలునాయక్, రాములు, నర్సింహ, కళ్యాణ్‌నాయక్, కృష్ణ, శేఖర్, శంకర్, తదితరులున్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతికార్యకర్త ఇప్పటి నుంచే సైనికుడిలాగా పని చేయాలని బీజేపీ పార్లమెంట్ క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరేల్లి చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని నందిపాడులో నిర్వహించి పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 30నుంచి జూన్ 30వరకు కేంద్రం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, నియోజకవర్గ ప్రభారీ లచ్చిరెడ్డి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చలమల సీతారాంరెడ్డి, రాష్ట్ర కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండేటి సరిత, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, విద్యాసాగర్, సాంబమూర్తి, జానకిరాంరెడ్డి తదితరులున్నారు.

'నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా'


పాదయాత్ర చేస్తున్న జైవీర్‌రెడ్డి తదితరులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : జానారెడ్డి హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారని, తొమ్మిది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, 35సంవత్సరాలలో జానారెడ్డి చేసిన అభివృద్ధిపై అధికార పార్టీ నాయకులు చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైవీర్‌రెడ్డి చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర శుక్రవారం రాత్రి మండలంలోని గాత్‌తండాకు చేరుకుంది. శనివారం ఉదయం గాత్‌తండా నుంచి ఆయన మండలంలో పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడారు. నాడు కాంగ్రెస్ పార్టీ, జానారెడ్డి చేసిన అభివృద్ధే తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన నాయకులు తిరిగి పార్టీలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, కాంసాని చంద్రశేఖర్, హాలియా టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, లాలునాయక్, మునినాయక్, పాపిరెడ్డి, భద్రినాయక్, అంజి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

హాలియా : ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలంలోని జాల్ తండాకు చెందిన జటావత్ రంగాకు మంజూరైన రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన లబ్ధిదారుడికి పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎల్లప్పుడు ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుముల, తిరుమలగిరి మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, యూత్ అధ్యక్షుడు జటావత్ రమేష్‌నాయక్, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, శంకర్, శివాజీ, దత్తు తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ కరాటే దినోత్సవం

దేవరకొండ : అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ అసోసియేషన్ సభ్యులతో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కరాటేతో శారీరక దారుఢ్యం పెంపొందడంతో పాటు ఆత్మరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. నేటి యువత క్రీడలతో పాటు ఆత్మరక్షణ విద్యలో సైతం రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంతులాల్, ఉమామహేశ్వర్, భాస్కర్‌రెడ్డి, సురేష్, మహేష్, శ్రీను, బాలు, వెంకట్ ఉన్నారు.

మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

దేవరకొండ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటును అధికారులు ఉపసంహరించుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం యూఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో చేపట్టిన పనులను అడ్డుకొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వంగూరి వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటేష్, కుమార్‌నాయక్, శివ, ఫయాజ్, శోభన్ ఉన్నారు.

మార్కెట్ పనులు చేపడితే అడ్డుకుంటాం

దేవరకొండ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల స్థలంలో మున్సిపల్ అధికారులు సమీకృత మార్కెట్ పనులు చేపడితే అడ్డుకుంటామని బీజేపీ నాయకులు కళ్యాణ్‌నాయక్, అంకూరి నర్సింహ హెచ్చరించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం పబ్లిక్ అండ్ హెల్త్ మున్సిపల్ డీఈ మనోహర ఏఈ రాజుతో కలిసి మార్కింగ్ పనులు పర్యవేక్షించేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు అక్కడికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌రెడ్డి, బోడ రాజు, జల్దా భాస్కర్, సాగర్, సహదేవ్, సైదులు, ఆంజనేయులు, అఖిల్, గోపిచంద్, తదితరులున్నారు.

భవన నిర్మాణం పూర్తిచేయాలి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించి ఐదేళ్లు గడుస్తున్నా.. నేటికీ పూర్తి కాలేదని ఆరోపిస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు అధికంగా వస్తుంటారని వారిలో పేద, మధ్య తరగతికి చెందిన వారే ఎక్కువగా ఉంటారని వారందరికి సరిపడా తరగతి గదులు లేకపోవడంతో చెట్ల కిందనే చదివే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీనునాయక్, డివిజన్ కార్యదర్శి కొర్ర సైదానాక్, రవి, రాజు, భారత్ ఉన్నారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం చాంబర్‌లో శనివారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ మాట్లాడారు. ప్రయాణికుల రద్దీని బట్టి గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రయాణికులు ఇబ్బందులు, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట సీఆర్‌సీ జనార్దన్ తదితరులున్నారు.

విద్య ప్రైవేటీకరణ సరికాదు

నిడమనూరు : ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీకరణ చేయడం, కార్పొరేటీకరణ చేసి పేదలకు అందుబాటులో లేకుండా చేయడం సరికాదని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టగొడుగుల్లా వస్తున్న ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు మోత మోగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగదీశ్, గోపి, పవన్, శివ పాల్గొన్నార

కూలీలకు వేతనాలు అందించాలి

వేములపల్లి : అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉపాధి కూలీలకు నెలల తరబడి వేతనాలు అందడం లేదని, దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బుగ్గబావిగూడెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే అందించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు సైతం వేతనాలు పెంచాలన్నారు. పని ప్రదేశాల్లో వసతులు కల్పించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పిల్లుట్ల సైదులు, బొంగరాల వెంకన్న, మారయ్య, భద్రమ్మ, నిమ్మల వెంకట్‌రెడ్డి, విజయ, అఖిల, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, జానకమ్మ, మంగమ్మ, కవిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిడమనూరు : మండల కేంద్రానికి చెందిన చామల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి మతి స్థిమితం లేని భార్య, ఓ కుమార్తె ఉంది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మృతుడి కుమార్తె చంద్రకళకు మున్నూరు కాపు సంఘం సభ్యులు శనివారం రూ.31వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా నిడమనూరు సర్పంచ్ మేరెడ్డి పుష్పలత అదనంగా మరో రూ.5వేల అందజేశారు. అందజేసిన వారిలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మెరుగు మధు, మండల కో ఆర్డినేటర్ సూరయ్య, మోర శంకర్, యాదగిరి, నరేందర్, శ్రీకాంత్, సురేష్, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ అంత్యక్రియలకు ఆర్థికసాయం

డిండి : మండల పరిధిలోని వీరబోయనపల్లి గ్రామానికి చెందిన కాలూరి వెంకటయ్య అనే అనాథ వృద్ధుడు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శనివారం నిర్వహించిన అంత్యక్రియల ఖర్చుకుగాను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ రూ.10వేలు ఆర్థికసాయాన్ని ఆ పార్టీ నాయకుల ద్వారా అందించారు. దీంతో పాటు గ్రామస్తులు చందాలు వేసుకుని అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో సర్పంచ్ సత్తయ్య, లింగయ్య, బద్యానాయక్, శ్రావణ్‌కుమార్, కృష్ణయ్య ఉన్నారు.

కేసులను ఉపసంహరించుకోవాలి


తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మేధావులు, ప్రజాస్వామిక వాదులపై ఉపా చట్టం కింద పెట్టిన కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు ఈ చట్టం కింద జైలులో మగ్గుతున్న వారిని విడుదల చేయాలని వివిధ ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నేతలు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు డాక్టర్ జాడి రాజు, రామయ్య, ప్రభాకర్, ఉదయ, భిక్షమయ్య, కిరణ్మయి, నాగేందర్, గణేష్, మోహన్‌రావు, తిరుపతినాయక్, సాహితి, అరుణ, తదితరులున్నారు.

నిడమనూరు : మేధావులపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన దేశద్రోహం కేసులు ఎత్తివేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మేధావులపై కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. వారిపై పెట్టిన కేసులు ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు శివ, పుల్లయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల కోసం లబ్ధిదారులకు తప్పని తిప్పలు

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తిదారులకు ప్రకటించిన రూ.లక్ష ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తుదారులకు పడిగాపులు తప్పడం లేదు. రూ.లక్ష ఆర్థికసాయం పొందేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాల్సి ఉండడంతో మీ సేవా, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తుదారులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు పోటెత్తారు.